**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేదీ : మార్చి 6, 2017.**

ప్రసారార్థం/ ప్రచురణార్థం :

## ప్రజల పరిస్థితులు ప్రస్తావించని గవర్నర్ ప్రసంగం

నూతన రాజధాని అమరావతిలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభించడాన్ని హర్షిస్తున్నాం. ప్రారంభసూచికగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం ప్రజల పరిస్థితులను ప్రస్తావించలేదు. రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితులేర్పడి త్రాగడానికి మంచినీటికి సైతం కటకటలాడిపోతున్న ప్రజల ఊసే ఎత్తలేదు. కూలి కోసం పొరుగు రాష్ట్రాలకు వలసలు వెళ్తున్న వారి ప్రస్తావనే లేదు. ఒకవైపు కరువు, మరోవైపు ఆక్వా సాగు విస్తరణ మంచినీటికి తీవ్ర కొరతను తెచ్చిపెట్టాయి. ఉప్పునీటి రొయ్యల చెరువులతో నీటి కాలుష్యం విస్తరిస్తున్నా నివారణ చర్యల ప్రస్తావన లేదు.

పెద్దనోట్ల రద్దుతో పరపతి సౌకర్యం మృగ్యమై అప్పుల బారిన పడ్డ రైతుల గురించి పేర్కొనలేదు. పాత వంశధార, పాత పోలవరం, పాత అమరావతి లాంటి అంశాలే మళ్ళీ పునరుద్ఘాటించారు. తక్షణం ప్రజలను ఆదుకునే కరువు నివారణ చర్యలలాంటివి లేవు. ఈ విధానాలతో రాష్ట్రం అభివృద్ధి పథాన పయనిస్తుందన్న దానికి ఆస్కారం లేదు. కనీసం బడ్జెట్ సమావేశాల్లోనైనా అప్పుల బారిన పడిన రైతులను ఆదుకునే చర్యలపై చర్చలు జరగాలి. మంచినీటి కొరత, కాలుష్య నివారణా చర్యలు కూడా ముఖ్యమైనవి. నీరు – చెట్టు పేరుతో సాగులో ఉన్న దళితుల భూములు, అసైన్డ్ భూములు – అన్యాక్రాంతం అయిన అంశం ముఖ్యమైందని గుర్తించాలని కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి